
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.7 । కనిష్ఠం 21.5



కొనసాగుతున్న రెవెన్యూ గ్రామ సభలు

భిక్కనూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సులు భిక్కనూరు మండలంలో కొనసాగుతున్నాయి. మంగళవారం మండలంలోని జంగంపల్లి, బస్వాపూర్ గ్రామంలో రెవిన్యూ సదస్సులను రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ మేరకు రైతుల నుండి దరఖాస్తులను పెద్దఎత్తున స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సునీత మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, భూ సమస్యల పరిష్కారానికే ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు.



బీర్కూర్‌లో రోడ్డుకు అడ్డంగా కూలిన వృక్షం



బాన్సువాడలో గాలివానకు కుప్పకూలిన రేకుల షెడ్డు



మహమ్మద్‌నగర్‌లో ప్రహరీపై కూలిన చెట్టు

గాలివాన బీభత్సం

కామారెడ్డి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా గాలివాన బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురు గాలులు, భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో ప్రభుత్వ సంస్థలకే కాకుండా ప్రజల ఆస్తులకు నష్టం వాటిల్లింది. రెండు రోజులుగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడడంతో విద్యుత్ స్తంభాలు కూలిపోగా తీగలు తెగిపడ్డాయి. పలు ప్రాంతాల్లో రేకులషెడ్లు ఎగిరిపడి కుప్ప కూలాయి. ప్రధాన రహదారులకు అడ్డంగా భారీ వృక్షాలు నేలకొరగడంతో ఆయా ప్రాంతాలకు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. సోమవారం అర్ధరాత్రి ఈదురు గాలులకు కరెంటు తీగలు తెగిపోవడంతో పలు గ్రామాలకు గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయి తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాత్రంతా పలు గ్రామాలు అంధకారంలోనే ఉన్నాయి. అయితే రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తొలకరి జల్లులు పడడంతో రైతులు పొలంబాట పడుతూ పంటల సాగులో నిమగ్నమయ్యారు.

ధ్వంసమైన 60 విద్యుత్ స్తంభాలు.. తెగిపోయిన విద్యుత్ తీగలు

బలమైన ఈదురు గాలులతో విద్యుత్‌శాఖకు భారీగానే నష్టం చేకూరింది. రెండు రోజులుగా రాత్రి వేళలో ఈదురుగాలులు వీయడంతో విద్యుత్ స్తంభాలు కూలిపోగా పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపోయాయి. ఇలా జిల్లా వ్యాప్తంగా సుమారు 60 విద్యుత్ స్తంభాలు ధ్వంసమైనట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. అడ్లూర్‌లోని 30 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండాపూర్‌లోని 33 కేవీ సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తాడ్వాయి, సర్వాపూర్, మద్దెల చెరువు, రామారెడ్డి తదితర ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ఆయా గ్రామాలకు గంటల తరబడి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో ఆ గ్రామాలు అంధకారంలోనే నిలిచాయి. పలుచోట్ల ఈదురు గాలులకు ట్రాన్స్‌ఫార్మర్‌లు కూడా దెబ్బతిన్నాయి. భారీ వృక్షాలు విద్యుత్ స్తంభాలు, తీగలపై కూలిపోవడంతో ఆ చెట్లను తొలగించేందుకు విద్యుత్‌శాఖ సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినప్పటికీ సిబ్బంది తెగిపోయిన విద్యుత్ తీగలను సరిచేసి విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా చూశారు.

- బలమైన గాలులతో పలుచోట్ల నష్టం
- నేలకూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- జిల్లాలో సుమారు 60 విద్యుత్ స్తంభాలు ధ్వంసం
- పలు గ్రామాల్లో గంటల తరబడి నిలిచిపోయిన విద్యుత్ సరఫరా
- రహదారులకు అడ్డంగా కూలిన భారీ వృక్షాలు
- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు
- పలుచోట్ల గాలివానకు కుప్పకూలిన రేకులషెడ్లు
- రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు
- పొలంబాట పట్టిన రైతులు

కుప్పకూలిన రేకుల షెడ్లు

జిల్లాలో బాన్సువాడ, కామారెడ్డి, రామారెడ్డి తదితర మండలాల్లో ఈదురు గాలులకు ప్రజా ఆస్తులకు సైతం నష్టం వాటిల్లింది. బలమైన ఈదురుగాలులు వీయడంతో రేకుల షెడ్లు ఎగిరిపడి కుప్ప కూలాయి. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఓ కాలనీలో ఈదురు గాలులకు హోటల్ రేకుల షెడ్డు ఎగిరిపోయి పూర్తిగా ధ్వంసమైంది. మరో కాలనీలో రేకుల షెడ్డుపై విద్యుత్ స్తంభాలు కుప్పకూలాయి. కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారీ వర్షానికి కుప్పకూలింది. రామారెడ్డి మండల కేంద్రంలోనూ ఓ రేకుల షేడ్డుపై స్తంభం కూలడంతో ధ్వంసమైంది. ఇలా ఈదురుగాలులకు ప్రజా ఆస్తులు ధ్వంసం అయ్యాయి. కామారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో పలుచోట్ల చెట్లు నేలకొరగడంతో మున్సిపల్ సిబ్బంది వాటిని అక్కడి నుంచి తరలించారు.

రోడ్డుకు అడ్డంగా కూలిన భారీ వృక్షాలు

గాలివాన బీభత్సంతో పలు ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. ప్రధాన రహదారులకు అడ్డంగా వృక్షాలు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పోలీసులు, స్థానిక పంచాయతీ సిబ్బంది రోడ్డుకు అడ్డంగా కూలిన వృక్షాలను తొలగించే ప్రయత్నం చేశారు. బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్, నస్రూల్లాబాద్ ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బిచ్కుంద మండలంలోని చిన్నదేవ్లా గేటు వద్ద రోడ్డుపై చెట్టు విరిగిపడింది. బాన్సువాడ పట్టణ కేంద్రంలో ఓ కాలనీ రహదారిలో చెట్టు నేల కొరిగింది. మహమ్మద్‌నగర్ మండలం నర్వ గ్రామంలో భారీ వృక్షం ఈదురు గాలులకు ఓ ఇంటి ప్రహరీపై కూలిపోయింది. రామారెడ్డి చౌరస్తాలో భారీ వృక్షం ఈదురు గాలులకు కూలింది.

అన్ని మండలాల్లో ఓ మోస్తరు వర్షాలు

జిల్లాలో రెండు రోజులుగా విస్తారంగా

(మిగతా 8వ పేజీలో)

రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



పాడైన పదార్థాలను చూపిస్తున్న రాష్ట్ర ఫుడ్ సెఫ్టీ అధికారులు

- జిల్లాలోని సదాశివనగర్, కామారెడ్డి పట్టణంలో పలువురికి నోటీసులు
- వైష్ణవి ఫ్లోర్‌మిల్‌లో 28లక్షల విలువ గల శనగపప్పు సీజ్
- హోటల్ పర్ణిక, హోటల్ ఇంటర్ నేషనల్‌లో నిల్వ ఉంచిన మాంసం, పదార్థాల సీజ్

కామారెడ్డి టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సదాశివనగర్, కామారెడ్డి పట్టణంలోని పలు మిల్లులు, హోటళ్లపై మంగళవారం రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి అపరిశుభ్ర పదార్థాలను గుర్తించి జరిమానాలు విధించారు. ఫుడ్‌సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్స్ రోహిత్‌రెడ్డి, శ్రీశిక, స్వాతి, జగన్నాథ్‌లతో కూడిన బృందం సదాశివనగర్ మండలంలోని పోసానిపేట, ఎన్‌హెచ్ 44 రోడ్డులో గల పర్ణిక ప్యాలెస్, హోటల్ వైష్ణవి ఇంటర్‌నేషనల్‌లో తనిఖీలు చేసి అపరిశుభ్రమైన పదార్థాలు, దుర్వాసనతో కూడిన మాంసం నిల్వలను గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోసానిపేట గ్రామంలోని వైష్ణవి ఫ్లోర్‌మిల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో శనగ పిండిని, రాగి, జొన్నపిండి ప్రాసెస్ చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం తయారు చేసినటు వంటి పిండి బస్తాలపై ఈగలు ఉండడం, గోడలు, పైకప్పుపై బూజుతో కూడిన దుమ్ము ధూళి ఉండడం, పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం, తగిన రికార్డు మేయింటేన్ చేయకపోవడంతో నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సుమారు 28లక్షల 5వేల విలువ గల 42,500 కిలోల లేబుల్, ఇతర ప్యాకింగ్ వివరాలు లేకుండా అనుమానాస్పదంగా ఉన్న శనగపప్పును సీజ్ చేశామని తెలిపారు. అనుమానిత శాంపిళ్లు సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపామని తెలిపారు. ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏ చట్టం 2006 ఉల్లంఘించినందుకు గాను వారికి నోటీసులు అందించామని తెలిపారు. అదేవిధంగా కామారెడ్డి పట్టణ పరిధిలోని ఎన్‌హెచ్ 44, ఎన్‌హెచ్ 7 రోడ్డుపై గల పర్ణిక ప్యాలెస్, వైష్ణవి ఇంటర్‌నేషనల్ హోటల్‌ను తనిఖీ చేయగా వెజ్ అండ్ నాన్‌వెజ్, ఉడికినవి, పచ్చివి అన్ని ఒకే రిఫ్రిజిరేటర్లలో కలిపి ఉంచడం, అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిల్వ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, ఎగ్జాస్టర్ ఫాన్స్‌పై నూనెతో కూడిన మురికి, దుమ్ముధూళితో

(మిగతా 8వ పేజీలో)

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి



నిర్మాణ పనులపై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

కామారెడ్డి టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు జిల్లాలో జరగాల్సి ఉందని తెలిపారు. మేస్త్రీలను ఇతర కార్మికులను అధికంగా నియమించుకుని పనుల్లో వేగం పెంచి నవంబరులోగా పనులు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డీఈ స్వామిదాస్, ఏఈ సంజయ్‌ను ఆదేశించారు.

ఈవీఎం గోడౌన్‌కు రక్షణ కల్పించాలి

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్‌కు రక్షణ కల్పించాలని సెక్యూరిటీ సిబ్బందిని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు. మూడు నెలల సాధారణ తనిఖీల్లో భాగం గా మంగళవారం ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించారు. గోడౌన్‌లో సెక్యూరిటీ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఇతర సెక్యూరిటీ మెజర్మెంట్స్ పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం భద్రపరిచిన గదుల తాళాలు తెరిచి ఈవీఎంలను పొందుపరిచిన బాక్సులను పరిశీలించి మళ్లీ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆయా గదులకు తాళం వేసి సీల్ వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో వీణ తదితరులు పాల్గొన్నారు.

కరోనాతో మృతి చెందిన వారి పిల్లల సంరక్షకులతో సమావేశం

కరోనాతో మృతి చెందిన వారి పిల్లల బాగోగులు తెలుసుకుని వారిలో చైతన్యం నింపేందుకు మంగళవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పిల్లల సంరక్షకులతో మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకు అండగా ఉంటుందని మంచిగా చదువుకుని భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ప్రమీల, బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి అర్జీలను పరిశీలించాలి

దోమకొండ: భూ భారతి సదస్సుల ద్వారా స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దోమకొండ మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న రైతులతో మాట్లాడి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కరించడం కోసమే ప్రభుత్వం భూ భారతి

(మిగతా 8వ పేజీలో)



కామారెడ్డిలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌రెడ్డి



కామారెడ్డి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత మలోపేతం చేసే దిశగా ఆ పార్టీ అధిష్ఠానం టీపీసీసీ ఉపాధ్యక్షులను, ప్రధా న కార్యదర్శులను నియమించింది. అయితే కామారెడ్డి జిల్లాలోని పలువురు ఆ పార్టీ సీనియర్ నేతలకు ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష పదవులను కట్టబెట్టింది. కామారెడ్డి పట్టణనికి చెందిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, భిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లికి చెందిన ఇంద్రకరణ్‌రెడ్డిలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణం లోని నిజాంసాగర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అనుచరులు కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచి, టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇన్‌చ్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కూమర్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు ప్రత్యేక ధన్యావాదలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివ కృష్ణమూర్తి, పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీకృష్ణ, సలీం, సాయిబాబా, మహేష్, జూలురి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ప్రవేశానికి ఎంపిక పోటీలు

కామారెడ్డి టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశానికి ఎంపిక కోసం జిల్లా యువజన క్రీడా విభాగం ఆధ్వర్యంలో మండల స్థాయి, జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల శాఖాధికారి జగన్నాథం అన్నారు. అర్హులైన విద్యార్థులు టీజీఎస్‌ఎస్. తెలంగాణ. జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో ఈనెల 15లోపు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎంపికలకు వచ్చే అభ్యర్థుల వయస్సు 4వ తరగతి కోసం 8 సంవత్సరాలలోపు (సెప్టెంబరు 1, 2016 నుంచి ఆగస్టు 31, 2018) ఉండాలని తెలిపారు. మండల స్థాయి పోటీలు ఈనెల 16 నుంచి 19 వరకు మండల విద్యాశాఖాధికారి ద్వారా నిర్వహించబడునని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన 4వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికలు ఈనెల 23న ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించబడునని తెలిపారు. రాష్ట్రస్థాయిలో వచ్చే నెల1 నుంచి 5 వరకు నిర్వహించబడునని తెలిపారు. ప్రస్తుత పాఠశాల నుంచి వయస్సు, స్టడీ సర్టిఫికెట్స్, ఎంఆర్‌ఓ/పంచాయతీ/మున్సిపాలిటి/ కార్పొరేషన్ నుంచి జనన నమోదు ధ్రువీకరణ పత్రం, 3వ తరగతి పురోగతి నివేదికల కాపీలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, 2 పాస్‌పోర్టు సైజ్ ఫొటోల ఒరిజినల్, జిరాక్స్ కాపీలు తమ వెంట తీసుకుని రావాలని తెలిపారు.



మురికి కాలువలు శుభ్రం చేస్తున్న సిబ్బంది

పారిశుధ్య పనులు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): 'ఎల్లారెడ్డిలో పారిశుద్యం అస్తవ్యస్తం' అనే కథనం సోమవారం ప్రచురితమైంది. ఈ కథనానికి మున్సిపల్ అధికారులు మంగళవారం స్పందించారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఎస్సీ కాలనీలో మురికి కాలువలను శుభ్రం చేసి, వీధి దీపాల మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

రైతులకు తప్పకుండా రశీదు ఇవ్వాలి

దోమకొండ, జూన్ 10(ఆంధ్రజ్యోతి):ఫర్టిలైజర్ షాపులలో రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పకుండా రశీదును ఇవ్వాలని టాస్క్‌ఫోర్స్ ఏడీఏ అపర్ణ అన్నారు. మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. స్టాక్, బిల్ బుక్‌లను పరిశీలించారు. దుకాణాదారుల యొక్కల లైజెన్స్‌లను చెక్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలను ఎవరైన అమ్మితే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.దోమకొండ వ్యవసాయా శాఖ అధికారిణి మణిదీపిక మాట్లాడుతూ షాపులలో ఉన్నటువంటి స్టాక్ వివరాలు రికార్డుల్లో నమోదు చేసి ఉంచాలని సూచించారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవన్నారు.



ఫర్టిలైజర్ షాప్‌లో స్టాక్‌ను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ ఏడీఏ అపర్ణ



మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

గోపన్‌పల్లిని మున్సిపల్‌లో విలీనం చేయొద్దు

బిచ్కుంద, జూన్ 10(ఆంధ్రజ్యోతి): నూతనంగా ఏర్పడిన బిచ్కుంద మున్సిపాలిటీలో గోపన్‌పల్లిని విలీనం చేయవద్దని ఆ గ్రామస్థులందరూ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రాలు అందించారు. కొత్తగా ఏర్పాటైన బిచ్కుంద మున్సిపాలిటీ పట్ల అభిప్రాయ సేకరణ కోసం అభ్యంతరాలు, సూచనలను తెలియజేయాలని అధికారులు ప్రకటించారు. దీంతో గోపన్‌పల్లి గ్రామస్థులు మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దు అంటూ నిరసన వ్యక్తం చేస్తూ అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిచ్కుంద మున్సిపాలిటీ ఏర్పాటులో గోపన్‌పల్లి విలీనాన్ని మొదటి నుంచి ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని అన్నారు. కూలి పనులు చేసుకునే చాలా మంది పేదలు నష్టపోయి ఆర్థికంగా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఉన్నత అధికారులు ప్రజల అభ్యర్థన దృష్టిలో పెట్టుకుని తమ గ్రామాన్ని విలీనం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు అర్డర్ కాపీ అందజేత

దోమకొండ, జూన్ 10(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ లబ్దిదారులకు పంచాయతీ కార్యదర్శి నాయకులతో కలసి అర్డర్ కాపీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణం త్వరగా చేపట్టాలని దశల వారీగా ప్రభుత్వ డబ్బులు ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అనంత్‌రెడ్డి, నల్లపు శ్రీనివాస్, షమ్మీ, రమేష్, శంకర్, ప్రభాకర్‌రెడ్డి, అబ్బు, నయీం, ఎల్లం, నరేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న గృహాలకు నోటీసులు



శిథిలావస్థకు చేరిన గృహాలను పరిశీలిస్తున్న కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్ , జూన్10 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని 34వ వార్డులో శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి యజమానులకు నోటీసులు అందజేసినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా స్థానికుల ఫిర్యాదు మేరకు శిథిలావస్థకు చేరిన గృహాలను కమిషనర్ పరిశీలించి రెండు రోజుల్లో ఇంటి యజమానులు కూల్చివేసుకోవాలని నోటీసులో పేర్కొన్నారు. ఆయన వెంట టీపీవో ఆంజనేయులు, టీపీబీవోలు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

● పనుల్లో నాణ్యతను చేపట్టాలి

ఆర్మూర్‌టౌన్: గూండ్లచెరువు ట్యాంక్‌బండ్‌పై చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించాలని మున్సిపల్ కమిషనర్ రాజు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఇటీవల ట్యాంక్‌బండ్ అభి వృద్ధి కోసం టీయూఎఫ్‌డీసీ నిధులు రూ. 4కోట్లతో పనులు చేపడుతు న్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పబ్లిక్‌హెల్త్ ఈఈ తిరుపతి కు మార్, సానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్,పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌలి,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

● పారిశుధ్య పనుల పరిశీలన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని 12, 29 వార్డుల లో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యచరణ ప్రణాళి కార్యక్రమంలో భా గంగా పారిశుధ్య పనులను చేపట్టి తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌలి, వార్డు ఆఫీసర్లు ప్రవళిక, ప్రజ్ఞాణ్, సానిటరి జవాన్లు రవి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



పెంటాకలాన్ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న సబ్ కలెక్టర్

బోధన్‌రూరల్,జూన్10(ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. మంగళవారం ఆయన బోధన్ మండలంలోని పెంటాకలాన్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అధికారులు సాధ్యమైనంత వరకు రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించేలా చూడాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా ఆయన రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, ఆర్ఐ గంగాధర్, మాజీ సర్పంచ్ తల్వేద రమణలతో గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

కోటగిరి: భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని రైతులు తమ సమస్యలను దరఖాస్తు ద్వారా వివరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పేర్కొన్నారు. కోటగిరి మండలంలోని గన్నారం గ్రామంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సును మంగళవారం ఆయన పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూభారతి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. పొతంగల్ మండలంలోని హంగర్గ ఫారం గ్రామంలోనూ రెవెన్యూ సదస్సు కొనసాగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, ఉప తహసీల్దార్లు అజీజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం మోతె, అక్లూర్ గ్రామాలలో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూసమ స్యలపై ఆయాగ్రామాలలోని రైతులు అధికారులకు దరఖాస్తులు అందజే శారు. భూమికి సంబంధించిన సమస్యలు ఏమున్నప్పటికి తమక దర ఖాస్తులు చేసుకోవాలని వాటిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించిన అనంతరం సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని తహసీల్దార్ శ్రీనివాస్, డాటీ శ్రీకాంత్ తెలిపారు. మోతె గ్రామంలో 25 దరఖాస్తులు రాగా, అక్లూర్‌లో 25 దరఖాస్తులు వచ్చి నట్లు వారు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్ఐ గోపాల్, రెవెన్యూ సిబ్బంది శేఖర్,మహేష్,అలేఖ్య, శ్రీనివాస్,ప్రజ్ఞ,కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తమ భూసమస్యలు పరిష్కరించాలని రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకున్నారు. 89 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి, ఆర్ఐ ప్రవీణ్, తహసీల్దార్ సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మండలం పత్తేపూర్ లో, పెర్కిట్ గ్రామాలలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు.పత్తేపూర్‌లో 59 మంది దరఖాస్తులు అందజేయగా పెర్కిట్‌లో 54 దరఖాస్తులను అధికారులు స్వీక రించారు. ప్రజల సమస్యలను,దరఖాస్తులను పరిశీలించి సమస్య పరిష్కా రానికి కృషిచేస్తామన్నారు.ఈకార్యక్రమంలో రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

ఎడపల్లి: రైతుల భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి రైతులను భూ సమస్యల నుంచి విముక్తి కలిగించాలనే భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని అందులో భాగంగా మంగళవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగిందని, భూ సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి పేర్కొన్నారు. జానకంపేట గ్రామంలో సుమారు 115కి పైగా వివిధ రకాల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పట్టాపాస్ బుక్కుల్లో ఉన్న భూమికి, సాగులో ఉన్న భూమికి తేడా ఉండడంతో పాటు పాస్ బుక్‌లో సర్వే నెంబర్లు, పేర్ల నమోదులో తప్పులు దొర్లినట్లు ఎలువురు ఫిర్యాదు చేశారన్నారు. అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి భూ సమస్యను పరిష్కరిస్తామని ఎడపల్లి తహసీల్దార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్‌లు అనూష, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, జానకంపేట గ్రామ రైతులు తదితరులున్నారు.



రెవెన్యూ సదస్సులో ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్ దత్తాత్రి



గన్నారంలో ..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

రుద్రూరు,జూన్10(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండలంలోని చిక్కడ్‌పల్లి గ్రామంలో లబ్దిదారులు సుదర్శన్ గౌడ్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. మంగళవారం స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, జహీరాబాద్ పార్లమెంట్ దిశ కమిటీ మెంబర్ నడిపింటి నగేష్, మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి రాము, తోట సంగయ్య, రవి, మోహన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలి

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కొరకు ప్రతీ ఊరిలో ఇందిమ్మ ఇళ్లు కట్టించాలని స్నేహ వైకల్య వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను ప్రభుత్వం మర్చిపోయిందని, వికలాంగులకు జీవనోపాధి కల్పించి వికలాంగులపైన దాడిచేస్తే సెక్షన్ 92 ప్రకారం శిక్షించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ప్రతీ ఊరిలో వికలాంగుల సర్వేను చేపట్టాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



సుంకినిలో మాట్లాడుతున్న సీఎంవో శ్రీనివాస్ రావు

కోటగిరి,జూన్10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని సమగ్ర శిక్షా అభియాన్ సీఎంవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. పొతంగల్ మండలంలోని సుంకిని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం బడిబాటపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంవో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సుంకిని గ్రామం నుంచి వందల సంఖ్యలో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించడం సరికాదన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో వ్యయ ప్రయాసాలు పడే కన్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, మాజీ సర్పంచ్ మాధవరావు, ఏఎంసీ చైర్మన్ హన్మంత్ రావు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ మండలంలోని పెంటాకలాన్ గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహసీల్దార్ విఠల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బయ్య, పంచాయతీ సెక్రెటరీ విశ్వనాథ్, హెచ్ఎం నాగేశ్వర్ రావు, గ్రామపెద్దలు రమణ, ఫులేందర్, లక్ష్మయ్య, ఉపాధ్యాయులు వేణు, పాటల శ్రీనివాస్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కేంద్రం ముందడుగు



నియామక పత్రాలను అందజేస్తున్న మండల అధ్యక్షుడు

భీమ్‌గల్, జూన్10 (ఆంధ్రజ్యోతి): దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీజేపీ ముందుకు సాగుతుందని పట్టణ అధ్యక్షుడు కనికరం మధు అన్నారు. మంగళవారం భీమ్‌గల్‌లో మోదీ పీఎంగా పదవీకాలం 11ఏళ్లు పూర్తయిన సందర్భంగా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన మోర్చాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీ మోర్చ అధ్యక్షుడిగా గంగాధర్, మైనార్టీ మోర్చ అధ్యక్షుడిగా ఎండీ ఉస్మా న్, కిసాన్‌మోర్చ అధ్యక్షుడిగా నీలం గంగాధర్, ఎస్టీమోర్చ అధ్యక్షు డిగా బండి నర్సయ్య, ఓబీసీ అధ్యక్షుడిగా మోహన్, యువమోర్చ అధ్య క్షుడి గా రాగి అజయ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా.ధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యోగేశ్వర్ నర్సయ్య, బండారి లక్ష్మణ్‌గౌడ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాల కార్మికుల ధర్నా



మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నవీపేట జీపీ కార్మికులు

నవీపేట,జూన్10(ఆంధ్రజ్యోతి): పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరుతూ మంగళవారం నవీపేట పంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రెండు వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో తమకు కుటుంబ పోషణ భారంగా మారిందని వారు పేర్కొన్నారు. నవీపేట మేజర్ గ్రామ పంచాయతీకి భారీగా ఆదాయం ఉన్నప్పటికి సిబ్బందికి వేతనాలు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన పెండింగ్ వేతనాలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్, ఆంజనేయులు, పోశెట్టి, గంగాధర్, రాధ ఉన్నారు.

జీవితంపై విరక్తి చెంది ఒకరి ఆత్మహత్య

ఆర్మూర్‌టౌన్, జూన్10(ఆంధ్రజ్యోతి):పట్టణంలోని నిజాంసాగర్‌కెనాల్ కట్ట పై నివాసం ఉంటున్న షేక్‌పాషా(56)జీవితంపైవిరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు.గతకొద్ది నెలలుగా ఆరో గ్యంసరిగాలేక జీవితంపైవిరక్తి చెంది తాను ఉంటున్న రేకుల ఇంటిలో ఇనుప పైప్‌కుచీరతో ఉరేసుకుని ఆత్మహత్యచేసుకున్నట్లు ఆయనతెలిపారు.మృతుడి కొడుకు షేక్‌అజ్మత్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చల నడ్కుడలో అన్వేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

వేల్పూర్:వేల్పూర్‌మండలం పచ్చలనడ్కుడలో మం గళవారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈసందర్భంగా స్థానిక గురడిరెడ్డి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కేక్‌ను రైతులు కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. రైతు కుటుంబంలో జన్మించి రైతన్నలకు ఏఅవసరం వచ్చిన నేనున్నానంటు భరో సా ఇచ్చిన అన్వేష్‌రెడ్డికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే స్థానిక సంస్థల ఎన్నికలకు దూరం

● బోధన్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ● టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్

బోధన్‌రూరల్,జూన్10(ఆంధ్రజ్యోతి): బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే వచ్చే స్థానిక సంస్థగత ఎన్నికలలో ముఖ్య నాయకులందరు దూరంగా ఉంటారని దీని వల్ల పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని కావున అధిష్టానం ముందుగా స్పందించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని రైస్‌మిల్ అసోసియేషన్ భవన్‌లో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చేంత వరకు నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. అధిష్టానం స్పందించి వెంటనే ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇప్పటికే బోధన్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పదవులకు రాజీనామా చేశారని వచ్చే స్థానిక సంస్థాగత ఎన్నికలలో పోటీలకు, పార్టీలకు దూరంగా ఉంటారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మంత్రి పదవి ఇవ్వకపోతే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అవుతుందని, పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి లేకున్న కాంగ్రెస్ కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకున్న ఘనత సుదర్శన్ రెడ్డిదేనన్నారు. అలాంటి మచ్చలేని నాయకుడిని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడికి మంత్రి పదవి ఇవ్వకపోవడం సరికాదన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో రెండుసార్లు మంత్రిగా చేసిన అనుభవం ఉన్న సీనియర్ నాయకుడిని అధిష్టానం దూరం పెట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, సాలూర మండల అధ్యక్షులు మందర్నా రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, ఖాజాపూర్ అశోక్, అల్లె రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొబిన్ ఖాన్, కప్డే కలీంలతో నియోజకవర్గంలోని ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బోధన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం దృశ్యం

నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో



చేపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఆర్మూర్‌రూరల్, జూన్10 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలంలోని చేపూర్, సుర్బిర్యాల్ గ్రామాలలో నర్సరీలను మంగళవారం ఎంపీడీవో బ్రహ్మానందం పరిశీలించారు. నర్సరీలలో పెంచుతున్న మొక్కల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సుర్బిర్యాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని ఎంపీడీవో సూచించారు.

ప్రభుత్వ పాఠశాలకు సోలర్‌ఫెన్సింగ్ కు భూమిపూజ

ముప్కాల్, జూన్10 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సోలర్‌ఫెన్సింగ్ పనులకు మంగళవారం నాయకుడు సంతోష్ ఫౌండేషన్ అధ్యక్షుడు సంతోష్ భూమిపూజ చేశారు. ముప్కాల్ పాఠశాలలో గతకొంత కాలంగా కోతుల బెడద ఎక్కువైంది. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ అధ్యక్షుడు సంతోష్ ముందుకు వచ్చి ముప్కాల్ ప్రభుత్వ పాఠశాలలో కోతుల బెడద నివారణకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోలర్‌ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తానని ప్రకటించి భూమిపూజ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు సంతోష్‌కు పాఠశాల హెచ్ఎం గంగారాం, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు సిద్ది రమేష్, కార్యదర్శి నేర నర్సయ్య, శ్రీకాంత్‌యాదవ్, సంజీవ్‌థామస్, స్వామి, కట్ట మహేష్, పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో రెండురోజుల జైలుశిక్ష

మాక్లూర్, జూన్10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాక్లూర్ గ్రామా నికి చెందిన పుట్టముత్తెన్న, అమ్రాద్‌తండాకు చెందిన మాలావత్ రవి, అమ్రాద్ గ్రామానికి చెందిన ఒడ్డెం వినిత్ అధికంగా మద్యం తాగి వాహనాలు నడుపగా అట్టివారిని మంగళవారం స్పెషల్ సెకండ్‌క్లాస్ న్యాయాధికారి ఎదుట హాజరుపర్చగా రెండు రోజుల జైలుశిక్ష విధించారని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈనెల 8న మానిక్‌బండార్‌వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారని ఆయన అన్నారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడుపొద్దని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి మూడురోజుల జైలు

ఆర్మూర్‌టౌన్, జూన్10 (ఆంధ్రజ్యోతి):డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ మామిడిపల్లికి చెందిన ఎర్రన్నకు సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ మూడు రోజుల సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యానా రా యణ తెలిపారు. మంగళవారం స్టేషన్ పరిధిలో డ్రంగ్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ ఎర్రన్నను కౌన్సిల్ నిర్వహించి కోర్టులో హాజరుపర్చగ మూడు రోజుల సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

.. నవీపేటలోలో ముగ్గురికి జైలు

నవీపేట,జూన్10(ఆంధ్రజ్యోతి):నవీపేట పోలీస్ స్టేషన్ పరిదిలో ఇటీవల మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురు డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడడంతో వారిని కోర్టులో హాజరుపర్చగా మంగళవారం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి నూర్జహాన్ బేగం ముగ్గురికి జైలుశిక్ష విధించారని ఎస్సై వినయ్ తెలిపారు. కోస్లీకి చెందిన సురేష్‌కు ఏడు రోజులు, శివతండాకు చెందిన శివరాం, నాగేపూర్‌కు చెందిన బీ.నరేందర్‌లకు ఒక్కొక్కరికి రెండు రోజుల చొప్పున మేజిస్ట్రేట్ జైలుశిక్ష విధించారని ఎస్ఐ పేర్కొన్నారు.

న్యూసెన్స్ కేసులో ఒకరికి ఎనిమిది రోజుల జైలు

ఆర్మూర్‌టౌన్,జూన్10 (ఆంధ్రజ్యోతి): న్యూసెన్స్ కేసులో పట్టణానికి చెందిన అబ్దుల్ అన్సర్‌కు సెకంట్‌క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్ ఎని మిది రోజుల సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారా యణ తెలిపారు. సోమవారం రాత్రి జులాయిగా బండిపై తిరుగుతూ న్యూసెన్స్ చేసిన అబ్దుల్‌అన్సర్‌ను పట్టుకుని కేసునమోదుచేసి మంగళవారం కోర్టులో హాజరుపర్చగా ఎనిమిదిరోజుల జైలుశిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

పురుగుల తాగి ఒకరి ఆత్మహత్య

బోధన్‌రూరల్,జూన్10(ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్రానికి చెందిన ఉసికే మధు(29)అనే వ్యక్తి గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఉసికే మధుకు 9సంవత్సరాల క్రితం ముబారక్ నగర్‌కు చెందిన లావణ్యతో వివాహం జరిగిందన్నారు. భార్యభర్తల మధ్య గొడవల కారణంగా మధు భార్య లావణ్య 7వ తేదిన తన ఇద్దరు కూతుళ్లను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయిందన్నారు. దీంతో మధు మనస్థాపం చెంది సోమవారం రాత్రి 11గంటల సమయంలో గుర్తుతెలియని పురుగుల మందుతాగి అపస్మారక స్థితికిచేరుకున్నాడన్నారు. స్థానికులు గమనించి బోధన్ ఆసుపత్రికి తరలించగా చికిత్స నిమిత్తం బోధన్ వైద్యులు నిజామాబాద్ తరలించారన్నారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు ఆయన వివరించారు.మృతుడి తల్లి లాలవ్వ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి విచారణ చేపడుతున్నామన్నారు.

చికిత్స పొందుతూ టీచర్ మృతి

మాక్లూర్,జూన్10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ ప్రాంతానికి చెందిన దివాకర్ (45) పీఈటీ టీచర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతుడు దివాకర్ తన సొంతగ్రామం బ్రాహ్మణ్‌పల్లి వెళ్లి తిరిగి ఆక్టివా స్కూటీపై నిజామాబాద్ వస్తుండగా సాయంత్రం దాస్‌నగర్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురికాగా చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు దివాకర్ మోస్రా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పీఈటీగా పనిచేస్తున్నాడు.మృతుడి భార్య నిరోషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నల్లూర్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కును పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముప్కాల్, జూన్10 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని నల్లూర్ గ్రామంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నిధులు మంజూరుకు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్‌కు, సీఎం రేవంత్‌రెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మగ్గికుంట గంగాధర్, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, ఫణిందర్‌గౌడ్, గంగాధర్ పాల్గొన్నారు.

భీమ్‌గల్ రూరల్: మండలంలోని దేవన్‌పల్లి గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. రమావత్ తరుణ్‌కు రూ. 14వేలు, మంజులలతకు రూ. 60వేలు, మాలవత్ జ్యోతికి రూ. 60వేలు, లకావత్ శోభకు రూ. 39వేలు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన విభాగం మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ:బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ కార్యకర్తలు అందజేశారు. బండారి మల్లేష్, బండారి గోపాల్, ఆరేపల్లి గీత, బోధన్ నాగేష్, బత్తుల సారిక, వేముల మోహన్, బండారి లతలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎంరేవంత్, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నందిపేట యువకుడి మృతి

నందిపేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో సోమవారం అర రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నందిపేట మండల కేంద్రంలోని పాతూర్‌కు చెందిన వేముల అలియాస్ ద్యావల్ల సిద్ధూ(25) అనే యువకుడు మృతి చెందాడు. అతని స్నేహితుని పుట్టిరోజు వేడుకలకు పలువురితో వెళ్లిన సిద్దూ తిరుగు ప్రయాణంలో బైక్‌పై అతివేగంగా వచ్చి మెట్రో పిల్లర్‌ను డీకొనడంతో ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సిద్దూ అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. మృతుడు ఉపాధి నిమిత్తం ఆన్‌లైన్ డెలివరీలో పని చేశాడని, ప్రస్తుతం బైక్ ర్యాపిడోగా పని చేస్తున్నట్లు కాలనీ వాసులు వివరించారు. మృతిని తండ్రి ద్యావల్ల సోమయ్య ఆర్‌టీసీ బస్ డ్రైవర్‌గా పని చేస్తూ ఆనారోగ్యం భారీన పడ్డాడు. చేతికొచ్చినకొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కాలనీలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతుడు సిద్దూకు తల్లిదండ్రులు, తమ్ముడు ఉన్నాడు.

గల్ఫ్‌లో మృతి చెందిన వ్యక్తి మృతదేహం స్వగ్రామానికి చేరిక

నవీపేట,జూన్10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆశాజ్యోతి కాలనీకి చెందిన కంటెడు లక్ష్మణ్(25)అనే యువకుడి మృతదేహం మంగళవారం సాయంత్రం స్వగ్రామానికి చేరుకుంది. ఉపాధి నిమిత్తం లక్ష్మణ్ మూడు సంవత్సరాల క్రితం దుబాయ్ వెళ్లగా ఈ నెల 1న దుబాయ్‌లో అతడు పని చేసే చోట ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్థులు తెలిపారు. అతని ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదని వారన్నారు. యూఏఈ తెలుగు హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ మృతదేహన్ని స్వగ్రామానికి పంపించారు. మృతుడు లక్ష్మణ్‌కు తల్లిదండ్రులు సాగర, గంగాధర్‌లతో పాటు ఇద్దరు సోదరులు ఉన్నారు. మృతుడు లక్ష్మణ్ అవివాహితుడు అని గ్రామస్థులు పేర్కొన్నారు. మృతుడు లక్ష్మణ్ కుటుంబం నిరుపేద కుటుంబానికి చెందిన వారైనందున బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహయం చేయాలని గ్రామస్థులు కోరారు.



లక్ష్మణ్ మృతదేహం

మంత్రి వర్గంలో ముదిరాజ్ శ్రీహరికి స్థానం కల్పించడం హర్షదాయకం

మోర్తాడ్, జూన్10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి వర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వడం హర్షదాయకమని బాల్కొండ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జక్కుం అశోక్ అన్నారు. మంగళవారం మోర్తాడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జక్కుం అశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎలక్షన్ ముందుగా చెప్పినట్లు ఆగస్టు 15లోపు ముదిరాజ్ సామాజికవర్గానికి మంత్రి పదవి ఇస్తాని చెప్పి మరిచిపోకుండా అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అవనీష్, దేవరాజ్, నవీన్, అంజు, రేండ్ల నవీన్, సం ఘం పెద్దమనుష్యులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మెండోర జూన్10 (ఆంధ్రజ్యోతి): పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌ను వేల్పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి , బాల్కొండ మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, సోంరాజేందర్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

బాల్కొండ , జూన్10 (ఆంధ్రజ్యోతి): పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్‌ను మంగళవారం బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ హైదరాబాద్‌లో కలిసారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, చైర్మన్ ఈరవత్రి అనిల్‌ను ఆయన సన్మానించారు.



నవీపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పడిన చెట్లు



బోధన్‌లో వాలిన విద్యుత్ స్తంభం



మోస్రాలో విద్యుత్ సరఫరా పనులు చేస్తున్న దృశ్యం



మోస్రాలో విరిగిపడ్డ విద్యుత్ స్తంభం



నందిపేట్ రహదారిపై నేలకొరిగిన చెట్లు

నిజామాబాద్‌లో గాలివాన బీభత్సం

● పలుచోట్ల నేలకొరిగిన భారీ వృక్షాలు, కరెంట్ స్తంభాలు ● తెగిపడిన విద్యుత్ తీగలు ● నిలిచిన విద్యుత్ సరఫరా

నిజామాబాద్‌జిల్లావ్యాప్తంగా సోమవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ఈదురుగాలులు, ఉరుములతో కూడిన కురిన భారీవర్షం బీభత్సం సృష్టించింది. ఆయా గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

నవీపేటలో నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

నవీపేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి పలు చోట్ల చెట్లు నేలకొరగగా విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. నవీపేట, జానకంపేట మధ్యన జగ్గారావు ఫారం సమీపంలో పలు వృక్షాలు రోడ్డు మధ్యలో పడిపోగా కమలాపూర్, మోకన్‌పల్లి గ్రామాల మధ్యన సైతం పలు వృక్షాలు నేలకూలాయి. దీంతో మంగళవారం ఉదయం ఏఎస్సై మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది జేసీబీ సహాయంతో తొలగించారు. నవీపేట, నిజాంపూర్, సిరన్‌పల్లి, గాంధీనగర్‌లలో విద్యుత్ స్తంభాలు విరిగిపోగా సిరన్‌పల్లి, గాంధీనగర్‌లలో మంగళవారం ఉదయం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నవీపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని వృక్షాలు సైతం ఈదురుగాలులకు నేలకూలాయి. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాను మంగళవారం సాయంత్రానికి పూర్తిగా పునరుద్ధరించారు.

పెద్దింటి మైసమ్మపై పడిన మహావృక్షం

నందిపేట: మండలంలో సోమవారంరాత్రి నుంచి తెల్లవారు జామున వరకు గాలివాన బీభత్సానికి జనం ఉలిక్కిపడ్డారు. ఉరుములు, మెరుపులు, వర్షంతో కూడిన పిడుగులతో భయభ్రాంతులకు గురయ్యారు. వేగంగా వీచిన ఈదురుగాలులకు ప్రతీ గ్రామంలో వృక్షాలు నేలకొరిగాయి. రోడ్డుకు అడ్డంగా పడి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించాయి. షాపూర్ శివారులో రోడ్డుకు అడ్డంగా చెట్లు పడిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఓ ఆర్మీ జవానుతోపాటు పలువురు యువకులు చెట్లను తొలగించి శభాష్ అనిపించుకున్నారు. మండలకేంద్రంలోని పాతూర్‌లో బేతి గోవిందరెడ్డి ఇంటి ముందు ఉన్న మహా వృక్షం పెద్దింటి మైసమ్మ ఆలయంపై పడింది. దీంతో స్లాబ్‌కు రంధ్రం ఏర్పడింది. ఆర్మూర్ బైపాస్ రోడ్డులో డీసీసీబీ నందిపేట బ్రాంచ్‌కు వెళ్లేదారిలో వేపచెట్టు రొడ్డుకు అడ్డంగా పడింది. కొమ్మలు తొలగించినా పూర్తిస్థాయిలో మొద్దులను తొలగించకపోవడంతో కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. పంచాయతీ సిబ్బందిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

విరిగి పడ్డ విద్యుత్ స్తంభాలు

డొంకేశ్వర్: డొంకేశ్వర్ మండలంలో సోమవారం రాత్రి ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. రాకపోకలు స్తంభించాయి. ఈదురు గాలులకు భారీవృక్షాలు, రోడ్లపక్కన చెట్లు, విద్యుత్‌స్తంభాలు నేలకొరిగాయి. దత్తాపూర్ గ్రామ సమీపంలో గంగసారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నందిపేట్ వైపు వెళ్తుండగా గాలీ, వర్షానికి కారు రోడ్డుపక్కన ఉన్న చెట్లలోకి వెళ్లిపోయింది. కారు ముందుభాగం డ్యామేజ్ కాగా ప్రాణపాయం జరుగలేదు. నడుకుడు చిన్నయానం, గాదెపల్లి, నూత్‌పల్లి, మారంపల్లి, తొండకూర్, దత్తాపూర్ గ్రామాలలో 22 విద్యుత్ స్తంభాలు విరిగిపడి వైర్లు తెగిపోయినట్లు ఏఈ రమేష్ తెలిపారు. అత్యధికంగా చిన్నయానంలో విద్యుత్‌స్తంభాలు ఇరిగిపోయాయి. దీంతో గ్రామాల్లో సోమవారం రాత్రి నుంచి కరెంట్ సరఫరా నిలిచింది. ఉదయం మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను అందించారు.

ఇబ్బందులకు గురైన వాహనదారులు

మాక్లూర్: మండలంలో సోమవారం రాత్రి ఈదురురు గాలులతో భారీ వర్షం కురువడంతో పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. కృష్ణనగర్ నుంచి మాక్లూర్ వెళ్లే రహదారిపై అలాగే నందిపేట్ వెళ్లే రహదారిపై చెట్లు నేలకొరిగాయి. అటువైపుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులకు గురికాగా స్థానిక ఎస్సై రాజశేఖర్ జేసీబీ సహయంతో పలు చెట్లను తొలగించారు.

పెర్కిట్‌లో నేలవాలిన విద్యుత్‌స్తంభం

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో సోమవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు విద్యుత్‌స్తంభం నేలకూలింది. వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలోని ఆర్టీసీ కాలనీలో చెట్టు నేలకూలింది. అదే సమయంలో విద్యుత్‌స్తంభం ఒక ఇంటి ప్రహరిపై పడడంతో పూర్తిగా ధ్వంసమైంది. విద్యుత్‌స్తంభం పడడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

కోటగిరిలో ఈదురు గాలులతో కూడిన భారీవర్షం

కోటగిరి: కోటగిరి, పొతంగల్ మండలాల్లో సోమవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురు గాలులకు పలుచోట్ల విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచింది. పొతంగల్ మండల కేంద్రంలో ఈదురు గాలులకు రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ తీగలు రోడ్డుపై పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కోటగిరి, జల్లాపల్లి రహదారిలోనూ చెట్లు విరిగిపడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని కోటగిరి, జల్లాపల్లి, కొల్లూర్, కల్లూర్, హంగర్గ, జల్లాపల్లి ఫారం గ్రామాలలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. రాత్రంత విద్యుత్ స రఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరించారు.

మోస్రాలో విరిగిన విద్యుత్ స్తంభాలు

మోస్రా: చందూర్, మోస్రా మండల కేంద్రాలతో పాటు మండలంలోని గ్రామాల్లో సోమవారం రాత్రి ఏర్పడిన ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో చెట్లు విరిగి విద్యుత్ తీగల మీద పడగా విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండటంతో ప్రమాదం జరగలేదని మండల విద్యుత్ శాఖ అధికారి గోవింద్ తెలిపారు. విరిగిన స్తంభాలను సిబ్బంది పునరుద్ధరించి విద్యుత్ స రఫరా చేశారు. కార్యక్రమంలో చందూర్, మోస్రా మండలాల విద్యుత్‌సిబ్బంది ఉన్నారు.



పాతూర్‌లో ఆలయంపై పడిన మహా వృక్షం



పోతంగల్‌లో నేలకొరిగిన విద్యుత్తు స్తంభం



జగ్గారావుఫారం వద్ద రోడ్డుపైపడ్డ చెట్లను తొలగించిన దృశ్యం





బీర్కూర్‌లో బీసీ గురుకుల పాఠశాల ఇదే

బీసీ గురుకులంలో సమస్యల తిష్ఠ!

• పాఠశాలలో మౌలిక వసతులూ కరువు
• పాఠశాలల ప్రారంభం నాటికి పరిష్కరించాలంటున్న విద్యార్థులు

బీర్కూర్, జూన్10 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో సమస్యలు తిష్ఠ వేశాయి. మౌలిక వసతులూ లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం 2021లో ఈ గురుకుల పాఠశాలను ఐదెకరాల ఖాళీ స్థలంలో నిర్మాణానికి రూ.6.7 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ మేరకు సదరు కాంట్రాక్టర్ రెండున్నర ఏళ్లలో పాఠశాలను నిర్మించారు. 2023 సెప్టెంబర్‌లో పాఠశాలను ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉన్నా నూతనంగా నిర్మించిన మహాత్మా జ్యోతి బాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభం కల్లా సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు పాలకులను, అధికారులను కోరుతున్నారు. బీర్కూర్ మహాత్మా జ్యోతి బాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుకునే వెలుసుబాటు ఉంది. ఈ పాఠశాలలో 560 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. సరిపడా గదుల్లేక అందులోనే విద్యార్థులు చదువుకోవడం, నిద్రించడం తమ సామగ్రిని కూడా అక్కడే పెట్టుకోవాల్సి వస్తోంది. సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. 560 మందికి 20 వరకు మరుగుదొడ్లు ఉండాల్సి ఉండగా, కేవలం 15 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. పాఠశాలకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. మురుగునీటిని తాత్కాలికంగా పంటపొలాల్లోకి మళ్లించారు. పాఠశాల చుట్టూ గోడలేక రాత్రి ఆకతాయిలు పాఠశాల ఆవరణలోకి వస్తున్నారు. కొంతమంది పాఠశాల స్థలాన్ని కబ్జాచేస్తున్నారని పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

గ్రామాలపై పట్టింపేది?

● పత్తాలేని ప్రత్యేకాధికారులు ● కంపు కొడుతున్న వీధులు ● గ్రామాల్లో పేరుకుంటున్న సమస్యలు



అంకోల్ తండాలో నీటి తొట్టి పరిస్థితి ఇలా..



అంకోల్‌లో రోడ్డుపై పడి ఉన్న చెత్తా, చెదారం

నసురుల్లాబాద్, జూన్10 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుంటున్నారు. పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఆయాగ్రామాల ప్రత్యేక అధికారులు గ్రామాలకు రాకపోవడంతో పాలన అస్తవ్యస్తంగా మారింది. సమయానికి ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు గ్రామాలకు రాక వీధులన్నీ అపరిశుభ్రంగా ఉండడంతో పాటు, మురికి నీరు రోడ్డుపై ప్రవహించడంతో ఆయా గ్రామాల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రోడ్లపై మురికి నీరు ప్రవహించడంతో ఆ వాసనకు రోగాల బారిన పడే అవకాశం ఉందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రభుత్వం ప్రతీ గ్రామానికి ప్రత్యేక అధికారులను నియమించింది. కానీ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు శుభ్రంగా ఉంటాయనుకుంటే, ప్రత్యేక అధికారులు గ్రామాలకు రాక విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండడంతో, గ్రామాల్లో ఎక్కడవేసిన చెత్త అక్కడే ఉండడంతో పాటు వీధులన్నీ అపరిశుభ్రంగా ఉంటున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పరిరక్షణకు ప్రతీఒక్కరు పాటుపడాలి

భీమ్‌గల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని అధికారులు, నాయకులు కోరారు. భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో మంగళవారం రెండో వార్డులో మున్సిపల్ అధికారులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు పాటుపడాలని తమ వంతుగా ప్రతీ వ్యక్తి రెండు మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు, చెట్లవల్ల కలిగే లాభాలను కాలనీవాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, మండల అధ్యక్షుడు స్వామి, ఎస్సీసెల్ అధ్యక్షుడు అనంత్‌రావు, మున్సిపల్ మేనేజర్ నరేందర్, నల్లూరి శ్రీనివాస్ పత్రి రాజేందర్, సాయిబాబా, మున్సిపల్ మేనేజర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాస్త్రవేత్త దినేష్

లోతు దుక్కులతో ఎంతో మేలు

డొంకేశ్వర్ జూన్ 10 (ఆంధ్రజ్యోతి): భూమినుంచి సంక్రమించే తెగుళ్ల నివారణకు వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలని ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ దినేష్ అన్నారు. డొంకేశ్వర్ మండలంలో మంగళవారం రైతు వేదికలో నిర్వహించిన రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో మాట్లాడారు. యూరియా తక్కువగా వినియోగించడంతో పంటలకు కలిగే లాభాలను వెల్లడించారు. శాస్త్రవేత్త శ్రీలత మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో నెలకొంటున్న మార్పులను వివరిస్తు పంట మార్పిడీ సరైన ప్రణాళికతో చేస్తే రైతులకు అధిక దిగుబడి వస్తుందని తక్కువ ఖర్చు అవుతుందని, భూమికి దీర్ఘకాలిక ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. రైతులకు పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ భరత్‌రాజ్, రైతులు పాల్గొన్నారు.

పంట మార్పిడీతో అధిక దిగుబడి సాధింవచ్చు

జక్రాన్‌పల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం నెలకొన్న వాతావరణ మార్పులను వివరిస్తూ పంట మార్పిడీని సరైన ప్రణాళికతో చేస్తే రైతులు పంట అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయశాస్త్రవేత్త బి. మంజు భార్గవి అన్నారు. మంగళవారం మండలంలోని పడకల్ గ్రామంలో రైతుముగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఖరీఫ్ సాగుచేస్తే వరి, మొక్కజొన్న, పసుపు, సోయాబిన్ ఇతర అరుతడి పంటలు, కూరగాయల పట్ల సాగుపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయా ధికారిణి దేవిక, ఏఈవోలు సుభస్య, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

ఎల్లారెడ్డి, జూన్10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం అందుతుందని ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు లింగారెడ్డిపేట్, బీడీ కాలనీలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్న ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో చదివితే లభించే ఉపయోగాల గురించి వివరించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ తెలుగు మీడియం బోధన కల్పించిందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పట్లోళ్ల శ్రీనివాస్, భాస్కర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



లింగారెడ్డిపేట్ వార్డులో బడిబాటపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి మున్సిపల్‌లో

జోరుగా పారిశుధ్య పనులు



లింగారెడ్డిపేట్‌లో పారిశుధ్యం పనులను పరిశీలిస్తున్న కమిషనర్ మహేష్‌కుమార్



మహిళలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్ పర్యవేక్షణలో మంగళవారం ముమ్మరంగా కొనసాగాయి. మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డి పెట్ వివిధ వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయించి పిచ్చి మొక్కలను తొలగించారు. తడి పొడి చెత్తపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి ఆవరణలో శుభ్రంగా ఉండే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల బలోపేతం కొరకు ఒక రూ. కోటీ 58 లక్షల 50 వేల రూపాయల చెక్కును మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

(5వ పేజీ తరువాయి)

వర్షాలు పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో జిల్లా వ్యాప్తంగా 26.7 మి.మిల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మద్నూర్‌లో 70.5 మి.మి ల వర్షం కురువగా ఎల్లారెడ్డిలో 33.5, రామారెడ్డిలో 33.8, నస్రూల్లాబాద్‌లో 29.0, నాగిరెడ్డిపేటలో 27.8, రాజంపేటలో 26.8, డొంగ్లీలో 25.0, నిజాంసాగర్‌లో 25.0, మద్నూర్‌లో 21.3, లింగంపేటలో 19.0, జుక్కల్‌లో 17.0, బాన్సువాడలో 17.5, కామారెడ్డిలో 13.3, గాంధారిలో 12.8, సదాశివనగర్‌లో 12.5, బీబీపేటలో 19.8 మి.మిల వర్షపాతం కురిసింది. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంటల సాగులో నిమగ్నమయ్యారు. పొలం బాట పడుతూ వరినార్లు సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆరుతడి పంటల సాగు కోసం పత్తి, సోయా, మొక్కజొన్న విత్తనాలను విత్తుతున్నారు.



యజమానులకు నోటీసులు అందిస్తున్న అధికారులు

రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

(5వ పేజీ తరువాయి)

పేరుకపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్, హ్యాండ్స్ గ్లోవ్ ధరించకపోవడం, అపరిశుభ్రత ప్రాంతంలో మూతలు తీసిని దుమ్మూధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను, అధికంగా పలుమార్లు వేడి చేసిన వంటనూనెను వాడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. పర్ణిక ప్యాలెస్ హోటల్‌లో గల స్టోర్‌రూంలో సుమారు 45 వేల విలువ గల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన ముడిసరుకులు, తేనే, ఫ్రూట్‌పూల్స్, పురుగులతో కూడిన బియ్యం, మిల్‌మేకర్, ధనియాల పొడి ఇతర పదార్థాలను గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశామని తెలిపారు. హోటల్ వైష్ణవి ఇంటర్‌నేషనల్ హోటల్‌లో సుమారు రూ.17 వేల విలువ గల 40 కిలోల నిల్వ ఉంచిన దుర్వాసనతో కూడిన మాంసం, 10 కిలోల గోధుమ పిండి, పది కిలోల ప్రాన్స్, ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

(5వ పేజీ తరువాయి)

ఆర్వోఆర్ చట్టం తీసుకువచ్చిందని ఎలాంటి భూ సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీణ, మండల ప్రత్యేక అధికారి జ్యోతి, నాయాబ్ తహసీల్దార్ రేఖ, శ్రీనివాస్, రాజు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలి

దోమకొండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ పరిశీలించారు. వసతిగృహం, భోజనశాల, మరుగదొడ్లను పరిశీలించారు. విద్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా తరగతి గదులను, పరిసరాలను శుభ్రం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి, డీఎస్‌డీవో వెంకటేష్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీవో రజని, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, గురుకుల విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్‌ను కలిసిన గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌ను టీపీసీసీ జనరల్ సెక్రెటరీగా నియమించబడిన గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్‌లు పాత శివ కృష్ణ మూర్తి, చాట్ల వంశీ, సలీం, పిడుగు మమతా తదితరులు పాల్గొన్నారు.



పిట్లంలో మర్రి చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న మహిళలు

భక్తి శ్రద్ధలతో వట సావిత్రి వ్రత పూజలు

మద్నూర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం వట సావిత్రి వ్రతాన్ని పురస్కరించుకొని మహిళలు మర్రి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ స్వరూపమైన వటవృక్షాన్ని పూజించడం ఆనవాయితీగా వస్తోంది శివ స్వరూపములోని వట వృక్షాన్ని చూస్తూ భర్త, పిల్లల ఆయురారోగ్యం ఐశ్వర్యం లభించాలని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ సౌభాగ్యం లభించాలని వ్రతం నిర్వహించారు.

పిట్లం: మండల కేంద్రంలో గల మర్రి చెట్లకు మంగళవారం మహిళలు వట సావిత్రి వ్రతం పూజలు చేశారు. పౌర్ణమి సందర్భంగా మహిళలు మర్రి చెట్టు వద్దకు చేరుకొని భక్తి శ్రద్ధలతో చెట్టుకు 101 చుట్టు దారం కట్టి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు.



భిక్కనూరు బాలికల ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఎంఈవో రాజ్‌గంగారెడ్డి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

● ఎంఈవో రాజ్ గంగారెడ్డి

భిక్కనూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఎంఈవో రాజ్ గంగారెడ్డి అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రతీ పాఠశాలను, పరిసరాలను శుభ్రపర్చాలని, పాఠశాల ప్రారంభ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో చేపట్టాలన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనాన్ని తయారు చేసి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనాథ్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట ఎస్సీ బాలుర హాస్టల్‌లో 28 ఖాళీలు

నాగిరెడ్డిపేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 28 సీట్లు ఖాళీలు ఉన్నట్లు హాస్టల్ హెచ్‌డబ్ల్యూవో రాములు తెలిపారు. హాస్టల్‌లో వంద సీట్లకు గాను 28 సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి చదివే ఎస్సీ విద్యార్థులు హాస్టల్‌లో అడ్మిషన్లు పొందాలని, ఈ అవకాశాన్ని ఎస్సీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పార్టీ కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తా..

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి



భిక్కనూరులో ఇంద్రకరణ్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పీసీసీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేకుండా ఇక నుంచి పూర్తి సమయాన్ని కాంగ్రెస్ పార్టీ కోసం కేటాయిస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. టీపీసీసీగా నియామకమైన ఇంద్రకరణ్‌రెడ్డిని జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం తన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కట్టబెట్టిన మల్లికార్జున ఖర్గే, వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీకి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతానికి పైగా సీట్లు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ సెల్ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్, ఎస్సీసెల్ విభాగం మండల అధ్యక్షుడు జీవన్, మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్, మాజీ ఎంపీపీ సుదర్శన్, కిష్టాగౌడ్, బాపురెడ్డి, సుదర్శన్, ఎల్లం, బాబు, ఆంజనేయులు, దయాకర్‌రెడ్డి, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంపీడీవో సంతోష్‌కుమార్

పాఠశాలల పరిశుభ్రతపై అప్రమత్తంగా ఉండాలి

సదాశివనగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పాఠశాలలు రేపటి నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజనం, పాఠశాలల వసతులపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో వివిధ పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా పాఠశాలల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మధ్యాహ్న భోజనం నిర్వాహణపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సతీష్‌యాదవ్, ఎంఈవో యోసఫ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

మహమ్మద్‌నగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేటలో గల ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను, గురుకుల పాఠశాలను మంగళవారం స్పెషల్ ఆఫీసర్ ప్రమీల, ఎంపీడీవో గంగాధర్‌లు పరిశీలించారు. క్లాస్‌రూమ్స్, టాయిలెట్స్, వంట గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌కు వెంకట్ ఎంపిక



కామారెడ్డి టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్‌కు కామారెడ్డి అక్షర పాఠశాల విద్యార్థి వెంకట్ ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ లోకేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సంగీతారెడ్డిలు తెలిపారు. జిల్లా స్థాయి అండర్ 11 బాలుర సబ్ జూనియర్ సింగిల్స్ అండ్ డబుల్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు. త్వరలో జరగబోయే పోటీల్లో పాల్గొననున్నట్లు వివరించారు.

ముఖ్యమంత్రికి చిత్రపటానికి క్షీరాభిషేకం

మద్నూర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అర్చక సంఘం సంక్షేమం కోసం అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుంచి మన రాష్ట్ర ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాలయ శాఖ కమిషనర్ వెంకట్రావు, శైలజ, రామయ్య ఈ గ్రాంట్‌ను విడుదల చేయడం జరిగింది అందుకుగాను ముఖ్యమంత్రి చిత్రపటానికి మద్నూర్ మండల కేంద్రంలో మంగళవారం క్షీరాభిషేకం చేశారు. గ్రాంట్ విడుదలకు కృషిచేసిన కృషి చేసిన ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ్ శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. అర్చక ఉద్యోగులతో సమానంగా దీప దీప నైవేద్య అర్చకులకు గ్రాంటు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు స్వామి అంజనప్ప, మండల అధ్యక్షులు వెంకట్ మహారాజ్, రాందేవ్ తివారి, అక్షయ్ మహారాజ్, దీప దూప నైవేద్య అర్చకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

పెద్ద కొడప్‌గల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కాటేపల్లి తండాలో గల చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు తాండాలో బడిబాట సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కాటేపల్లి ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని, ఈ పాఠశాల నుండి ఇటీవల 10 తరగతిలో మండల స్థాయిలో విద్యార్థులు ర్యాంకులు సాధించారని, దీంతో పాటుగానే పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందించడం జరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదవ్, బిక్షురాం,సునీత తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ

నసురుల్లాబాద్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి చందర్ మండలంలోని అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ విద్యా సంవత్సరం కు సంబంధించిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దుర్కి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రేమ్ దాస్, ఆనంద్, మండలప పిఆర్‌టియు అధ్యక్షులు హన్మాండ్లు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు నమూనాను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

పెద్ద కొడప్‌గల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణాలలో వేగవంతం పెంచాలని జిల్లా సీఈవో చందర్ నాయక్ మండల స్థాయి అధికారులకు సూచించారు. మంగళవారం పెద్ద కొడప్‌గల్ మండలంను సందర్శించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతు ఇందిరమ్మ పథకం కింద మండలంలోని ఆయా గ్రామాలలో నిర్మిస్తున్న ఇండ్ల పనులను వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆయా గ్రామాలలో స్థలంకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే మండల తహసీల్దార్ పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, ఎంపిడివో లక్ష్మీకాంత్‌రెడ్డి, ఏపీవో సుదర్శన్, ఐకేపీ ఏపీఎం దూప్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● మండల ప్రత్యేక అధికారి దయానంద్

నసురుల్లాబాద్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి దయానంద్ అన్నారు. మంగళవారం మండల నసురుల్లాబాద్ కేంద్రంలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉంచుకోకుండా, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యకాంత్, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, ఏఎన్‌ఎం వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్తలు, కారోబార్ రతన్, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు 34 దరఖాస్తులు

పెద్ద కొడప్‌గల్, జూన్ 10: మండలంలోని కాటేపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 34 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ దశరథ్ తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతు గ్రామాలలో భూసమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని, ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యలుంటే దరఖాస్తు చేసుకుని పరిష్కారం చేసుకోలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎస్‌వో సాయిలు, సిబ్బంది మల్లేష్, సురేఖ, నాగమణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి పనులను వేగవంతం చేయాలి

● అదనపు కలెక్టర్ చందర్‌నాయక్

పిట్లం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ చందర్‌నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక శాంతినగర్ కాలనీ, ఆయా కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల మార్క్‌లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇందిమ్మ ఇళ్ల నిర్మాణాలు పిట్లం మండలంలో వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే లబ్ధిదారులకు పత్రాలను అందచేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో, కార్యదర్శి బలరాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మండ్లు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు మొహన్‌రెడ్డి, అశోక్, దయానంద్, ఉన్నారు.

ట్యాంకర్ ద్వారా తాగు నీటి సరఫరా

పిట్లం, జూన్ 10(ఆంధ్రజ్యతి): స్థానిక ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామ పంచాయతీ ట్యాంకర్‌ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నామని కార్యదర్శి బలరాం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మిషన్‌భగీరథ తాగునీరు రాకపోవడంతో ఆయా కాలనీలో తాగునీటి సమస్య తలెత్తకుండ కాలని వాసులకు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చెరి మైసమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మెక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం కొచ్చేరి మైసమ్మ తల్లి అని అన్నారు. అనంతరం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సహా పంక్తి భోజనాలు చేశారు.

మేడపై నుంచి పడి వ్యక్తి మృతి

బాన్సువాడ టౌన్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ పట్టణంలో ఈదురుగాలుల దాటికి పట్టణంలోని డబుల్ బెడ్‌రూం కాలనీకి చెందిన ప్రభు(50) అనే వ్యక్తి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభు రాత్రి వేళలో మేడపై పడుకోగా, ఈదూరుగాలులు వస్తున్నాయని కుటుంబ సభ్యులు కిందకు రమ్మని చెప్పారు. కిందకు వచ్చే సమయంలో గాలి అతివేగంగా వీయడంతో ప్రభు దాబాపై నుంచి మెట్లపై పడ్డాడు. దీంతో ఆయన తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ఒకరి ఆత్మహత్యా యత్నం

బిచ్కుంద, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని మనేపూర్ గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స నిమిత్తం కుటుంబీకులు బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జ్ఞానేశ్వర్ బిచ్కుంద మండల కేంద్రంలోని ఒకరి వద్ద వద్ద రూ.2లక్షల వరకు అప్పు తీసుకున్నాడు. ఆరు నెలల కిందట వడ్డీ చెల్లించగా అసలు డబ్బులు వాయిదా వేశాడు. అసలు కూడా చెల్లించాలని కోరాడు. దీంతో జ్ఞానేశ్వర్ మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే ఆయనను బాన్సువాడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. బాధితుడి పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు. అయితే బాధితుడి భార్య శాంత బిచ్కుంద పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేపడుతున్నామని ఎస్సై మోహన్‌రెడ్డి తెలిపారు.

ఎదురెదురుగా వాహనాలు ఢీ : ఇద్దరి మృతి

బీర్కూర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామ సమీపంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కిష్టాపూర్ గ్రామానికి చెందిన నర్ర గంగారాం (45), అన్నారం గ్రామానికి చెందిన సంగెం నవీన్ (17)లు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మంగళవారం రాత్రి సమయంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఇల్తేమ్ నర్ర గంగారాంకు ట్రాక్టర్ ఉంది. వ్యవసాయ పనులు కొనసాగుతున్నాయి. అయితే గంగారాం డీజిల్ కోసం డబ్బా తీసుకుని ద్విచక్ర వాహనంపై బీర్కూర్ కు వచ్చాడు. పెట్రోల్ బంక్ లో డీజిల్ నింపుకుని స్వగ్రామానికి తిరుగు ప్రయాణం అయ్యాడు. సరిగ్గా అదే సమయంలో అన్నారం గ్రామానికి చెందిన సంగెం నవీన్ ఒక పని నిమిత్తం ద్వి చక్ర వాహనం పై బీర్కూర్ వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో కిష్టాపూర్ గ్రామ సమీపంలో ఎదురెదురుగా రెండు వాహనలుడికొన్నాయి. ఈ ఘటనలో గంగారాం, నవీన్ లు తీవ్ర గాయాల పాలయ్యారు. ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో వారిద్దరినీ తీసుకువెళ్లేందుకు ప్రయత్నించగా అప్పటికే ఇద్దరు మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. కిష్టాపూర్‌కు చెందిన గంగారాంకు పొలాలు ఉన్నాయి. ఒక ట్రాక్టర్ కూడా ఉంది. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అన్నారంకు చెందిన సంగెం నవీన్ బాన్సువాడ లోని రేణుకా ఒకేషనల్ కళాశాలలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ గా ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఈ ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. వివరాలు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పెట్రోల్ బంక్ ఏర్పాటుకు

స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

నాగిరెడ్డిపేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద శివారులోని ప్రభుత్వ స్థలంలో మండల సమైక్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాన్ని మంగళవారం బాన్సువాడ సబ్ కలెక్టర్, ఎల్లారెడ్డి ఇన్చార్జి ఆర్డీవో కిరణ్మయి పరిశీలించారు. ప్రభుత్వం మండల సమాఖ్యల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల ఏర్పాటు చేయనున్న దృశ నాగిరెడ్డిపేట మండలంలో పెట్రోల్ బంక్ కోసం ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసేందుకు సబ్ కలెక్టర్ మండలానికి విచ్చేసి మల్తు మ్మెద శివారులోని 834 సర్వే నెంబర్లు గల ఒక ఎకరం స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఆమె వెంట స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నాగిరెడ్డిపేటలో 41 మి.మీ వర్షపాతం నమోదు

నాగిరెడ్డిపేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలో సోమవారం రాత్రి ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. మృగశిర కార్తే ప్రారంభంతోనే వరుణ దేవుడు కరుణిస్తుడడంతో వర్షం కురవడంతో మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తొలకరి వర్షాలు కురవడంతో రైతులు ఖరీఫ్ పంటల సాగు కోసం వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. సోమవారం రాత్రి మండలంలో కురిసిన వర్షం 41 ఎంఎంగా నమోదైనట్టు తహసిల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికే రైతు సదస్సులు

నసురుల్లాబాద్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్‌లు సువర్ణ, లత అన్నారు. మంగళవారం బొమ్మన్‌దేవ్‌పల్లి లో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సువర్ణ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని రైతులకు ఏవైనా భూ సమస్యలు ఉండి తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. బీర్కూర్ శివారులో వచ్చే తిమ్మనగర్ 39, బొమ్మన్ దేవ్ పల్లిలో 11 దరఖాస్తులు రైతుల వద్ద నుంచి వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ బావయ్య, గిర్ధవర్ వెంకటస్వామి, సీనియర్ అసిస్టెంట్ ప్రియాంక, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



బొమ్మన్‌దేవ్‌పల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



బరంగేడ్గిలో నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న దృశ్యం

బీర్కూర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం ప్రారంభమై, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా జీపీ కార్యదర్శులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ మహబూబ్ ఆదేశించారు. మంగళవారం ఆయన బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామంలో పర్యటించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో కాలనీలు అన్నీ తిరుగుతూ మురికి కాలువలను, వర్షం నీళ్లు నిలిచి ఉన్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కూలర్లు, టైర్లలో నిలువ ఉన్న నీళ్లను పారబోయాలని అన్నారు. నీళ్లు నిలువ ఉంటే దోమలు, విష కీటకాలు వృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయ తీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది ,ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.